నేడు బార్ అసోసియేషన్ ఎన్నికలు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 26 : రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్‌కు ఎన్నికలు నేడు జరగనున్నాయి. కూకట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్‌లో గురువారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. బార్ సోసియేషన్ లో సభ్యత్వం కలిగిన 720 సభ్యులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల్లో అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, లైబ్రరీ సెక్రటరీ, లేడీ రిప్రజెంటేటివ్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ పదవితో సహా ఏడు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోనున్నారు. ఎన్నికల్లో 36 మంది బరిలో నిలువగా.. సాధారణ ఎన్నికలను తలపించేలా వాతావరణం నెలకొన్నది. ఏడాది పదవీకాలానికి గాను ఎవరికి వారుగా ప్రచారం చేశారు. సాయంత్రానికి ఫలితాలు వెలువడతాయి.

పన్ను చెల్లింపులో ఓటీఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

దుండిగల్, మార్చి 26 : ఆస్తి పన్ను బకాయి చెల్లింపులపై విధించబడిన వడ్డీలో 90 శాతం మాఫీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున ఆస్తి పన్ను, చెల్లింపుదారులు, బకాయిదారులందరూ ఈ నెల 31వ తేదీ లోగా ప్రస్తుత ఆస్తి పన్నుతో సహా బకాయిలు, దాని వడ్డీలను చెల్లించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలీ, దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

ఓటీఎస్ (వన్ టైం సెటిల్మెంట్) స్కీం అమలులో భాగంగా ఆస్తి పన్ను చెల్లింపుదారులు, బకాయిదారులకు ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ అవకాశం మార్చి 31 వరకు మాత్రమే అమలులో ఉంటుందన్నారు. పన్ను బకాయిదారులు మొత్తం ఆస్తి పన్నులు వెంటనే చెల్లించి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరా రు. ఇదివరకే బకాయి ఉన్న ఆస్తి పన్ను వడ్డీతో సహా చెల్లించిన వారికి బకాయి వడ్డీ పై 90 శాతం మాఫీ చేయబడతుందన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరానికి అడ్వాన్స్ ట్యాక్స్ కింద దీనిని సర్దుబాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఇఫ్తార్ మతసామరస్యానికి ప్రతీక

అల్లాపూర్, మార్చి 26 : ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేజీఎన్ నగర్‌లో బుధవారం రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్టీ మైనార్టీ అధ్యక్షుడు మమ్మద్ గౌసుద్దీన్లు పాల్గొని ప్రార్థనలు చేశారు.



బాలానగర్ డివిజన్ దిల్‌కుష్ నగర్ నందు ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

బాలానగర్, మార్చి 26 : ఇఫ్తార్ విందుల ద్వారా శాంతి సామరస్యం పెంపొందించబడుతుందని ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. బుధవారం అస్మాత్‌పేటలో కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడి నివాసంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు. ముస్లింలకు ఖర్జూర తినిపించి ఉపవాస దీక్షను విరమింప చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కర్రె జంగయ్య, మేకల హరినాథ్, గడ్డం నర్సింగ్, ఖదీర్, సర్వర్, సలీం, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, పోచయ్య, నదీం పటేల్, ఇలియాస్, సోఫీ, రాజు గౌడ్, అశోక్, బాలరాజ్, నగేశ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్ డివిజన్ పరిధి దిల్ కుష్ నగర్ లో కాలనీ అసోసియేషన్ మసీద్ కమిటీ ఆధ్వర్యంలో దావత్ – ఏ – ఇఫ్తార్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి హాజరయ్యారు. మైనార్టీలకు ఖర్జూర తినిపించి ఉపవాస దీక్షను విరమింప చేశారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ముజీబ్ ప్రధాన కార్యదర్శి ఖాదర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, మహమ్మద్ ఖాజా, షేక్ కరీముల్లా, సలీం, వెంకటాచారి పాల్గొన్నారు.



ఓల్డ్ బోయిన్‌పల్లి, అస్మాత్‌పేట నందు విందులో పాల్గొన్న కార్పొరేటర్ నరసింహ యాదవ్

ఆపదలో సీఎంఆర్ఎఫ్ ఆసరా

చెక్కు అందజేస్తున్న రంగారెడ్డి నగర్ కార్పొరేటర్ విజయశేఖర్ గౌడ్

కుత్బుల్లాపూర్ : ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి ఆసరాగా నిలుస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, రంగారెడ్డి నగర్ కార్పొరేటర్ విజయ్‌శేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం గాజులరామారం డివిజన్ బాలయ్యనగర్‌కు చెందిన కొరవర నర్సమ్మ భర్త బాసప్ప, రంగారెడ్డి నగర్‌కు చెందిన కేశవ్‌పట్ల అరులప్ప తండ్రి జోసెఫ్ రెండు రోజుల క్రితం వారి ఆరోగ్య పరిస్థితిపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ను ఆశ్రయించగా ప్రత్యేక శ్రద్ధతో సీఎం సహాయనిధి నుంచి వారికి రూ.2 లక్షల ఎల్వోసీ మంజూరు చేయించారు. పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు చింతల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి నగర్ డివిజన్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, గాజుల రామారం డివిజన్ అధ్యక్షుడు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, అడ్వకేట్ కమలాకర్, బాలయ్య నగర్ కాలనీ వెల్ఫేర్ అధ్యక్షుడు నగేశ్, సీనియర్ నాయకులు ఓంకార్ రెడ్డి, సుధాకర్, అఖిల్, రాజు, కె.నాగభూషణం పాల్గొన్నారు.

ఎంబీఏ పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో నిర్వహించిన ఎంబీఏ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

నీటి సరఫరా మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలి

సమావేశంలో జలమండలి అధికారులతో మాట్లాడుతున్న డైరెక్టర్ ప్రవీణ్ కుమార్

జగద్గిరిగుట్ట, మార్చి 26 : కుత్బుల్లాపూర్, గాజుల రామారం మున్సిపల్ సర్కిళ్ల పరిధిలో నీటి సరఫరా మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని జలమండలి డైరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్ అధికారులకు సూచించారు. ఈ ప్రాంతంలోని నీటి సరఫరా తీరుపై ఆయన బుధవారం ఐడీపీఎల్ జలమండలి కార్యాలయంలో అధికారులతో సమావేశం జరిపారు. ప్రస్తుతం నీటి ఎద్దడి కారణాలు సరఫరా డిమాండ్ లో ఉన్న తేడాలు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

భూగర్భజలాలు తగ్గిపోయి బోర్లు ఫెయిల్ అవుతున్న నేపథ్యంలో ఈసారి నీటి సమస్య ముందుగానే ప్రారంభమైందన్నారు. 2016 లోని అంచనాలతో ఇప్పటికీ 23 ఎంజీల నీరు మాత్రమే అందుతోంది. అప్పట్లో 44వేలు, ప్రస్తుతం 84 వేల నీటి కనెక్షన్లు ఉన్నాయి. పైపులైన్లు ఆధునికరించినప్పటికీ సరఫరా సమస్యలు కొనసాగుతున్నాయి. పలు ప్రాంతాల్లో వారానికి ఒక్కరోజు నీరందని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో వాటర్ ట్యాంకర్ల ద్వారా అందించే ప్రయత్నం కొనసాగిస్తామని అధికారులు చెబుతున్నారు.

గతేడాది ఇదే నెలలో 200 బుకింగ్ కాగా ప్రస్తుతం 400 ట్యాంకర్లు బుక్ అవుతున్నాయి సరఫరా 300 మాత్రమే చేయగలుగుతున్నారు. జీడిమెట్ల, షాపూర్ నగర్ నుంచి ట్యాంకర్లు పంపుతున్నారు. డిమాండ్ ఎక్కువ కావడంతో గాజులరామారంలో మరొక ఫిలింగ్ ఏర్పాటుకు సమావేశంలో నిర్ణయించారు. కార్యక్రమంలో సీజీఎం నారాయణ, జీఎం అశోక్, డీజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు

హైటెక్ సిటీలో హీరో నాని సందడి

కొండాపూర్ : హైటెక్ సిటీలో సినీ హీరో నాని సందడి చేశారు. బుధవారం స్నాప్‌చాట్ నిర్వహించిన థియేటర్ కనెక్ట్ కార్యక్రమానికి నాని ముఖ్యఅతిథిగా హాజరై సందడి చేశారు. స్నాప్‌చాట్ స్కూల్ ద్వారా ప్రాంతీయ కంటెంట్ క్రియేటర్‌లకు మద్దతు ఇవ్వడంతో పాటు తదుపరి తరం ప్రతిభకు తోడ్పాటు నిచ్చేందుకు స్నాప్ క్రియేటర్‌లకు అవగాహన కల్పించడం అభినందనీయమని హీరో నాని అన్నారు. కార్యక్రమంలో కంటెంట్ క్రియేటర్లు, స్నాప్ చాట్ సంస్థ ప్రతినిధులు, హిట్ సినిమా ప్రతినిధులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

అల్లాపూర్, మార్చి 26 : అల్లాపూర్ డివిజన్ రామారావు నగర్‌లో ఇటీవల 12 మంది కాశీ యాత్రకు వెళ్లి.. తిరుగు ప్రయాణంలో వారి బస్సు లోయలో పడి ప్రమాదానికి గురైంది. ప్రమాదంలో మల్లమ్మ మృతి చెందగా, 11 మంది స్వల్ప గాయాలతో నుంచి బయటపడ్డారు. ఈ నేపథ్యంలో కార్పొరేటర్ సబిహాబేగం బుధవారం బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ నాయకుడు నాగుల సత్యం పాల్గొన్నారు.

అలరించిన భక్తి సంగీతం

మాదాపూర్ : అన్నమయ్యపురం అధ్యక్షురాలు, పద్మశ్రీ శోభరాజు భక్తి సంగీతంతో శ్రోతలను అలరించారు. కాలుష్య నివారణ దృక్పథంతో పద్మశ్రీ, డా. శోభరాజు అన్నమాచార్య భావన వాహినిలో 522వ అన్నమాచార్య ఆరాధన సందర్భంగా శిష్యులతో తొలుత అన్నమాచార్య అష్టోత్తర శతనామావళి (108 నామాలతో) అర్చించారు. కార్యక్రమంలో సందేశం ఇవ్వటానికి విశ్వ సనాతన సేవా ట్రస్ట్ చైర్మన్ పూజ శ్రీ పండిట్ కాశీనాథ్ మిశ్రా, ధర్మసాధన సంస్థ అధ్యక్షుడు పూజ శ్రీ మోహన్ సుందర్ గురూజీ, శ్రీమాన్ మోహన్ బెహరా, ప్రొఫెసర్ గొల్లపూడి సత్యనారాయణమూర్తి, రామయోగిజి విచ్చేసి దివ్య సందేశాలను అందజేశారు. శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామికి పూజలు చేసి తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

కుత్బుల్లాపూర్ : అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ, కర్నూలు, ఆదోనికి చెందిన బండికి ఈరన్న (35) కు భార్య ముగ్గురు పిల్లలు. కుటుంబ కలహాలతో తన కుటుంబ సభ్యులను వదిలేసి ఆరు నెలల కిందట నగరానికి వచ్చి ఆటో కిరాయికి తీసుకొని నడుపుకుంటున్నాడు. 25న సాయంత్రం జీడిమెట్ల విలేజ్ డెకత్ క్లాత్ ఎదుట ఉన్న సర్వీస్ రోడ్‌లో ఆటో ఆపి ఉండగా వెనక సీటులో ఉన్న ఈరన్న ముక్కు నుంచి రక్తస్రవం కాగా ఎడమ కాలికి గాయంతో మృతి చెంది ఉన్నాడు. పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పనుల పరిశీలన

జగద్గిరిగుట్ట : అంజయ్య నగర్‌లో రోడ్డు పనులను కార్పొరేటర్ జగన్ బుధవారం పరిశీలించి నాణ్యతతో పూర్తి చే యాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. సో మయ్య నగర్‌లో రోడ్లు, కరెంట్, నీటి స మస్యపై స్థానికులు ప్రస్తావించగా పనులు జరిగేలా చూస్తామన్నారు. మురళి, సు రేందర్, సోమేశ్, కృష్ణ, రవీందర్, రి జ్విన్, విష్ణ్వేశ్, సునీత, లింగమ్మ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 26 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో బుధవారం కూరగాయల ధరలు (కేజీ–రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 11, వంకాయ 18, బెండ 35, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 28, కాకరకాయ 35, బీరకాయ 28, క్యాబేజి12, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 23, కాలీఫ్లవర్ 18, దొండ 35, చిక్కుడు 50, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 17, క్యాప్సికం 35, ఆలుగడ్డ 23, కీరా 15, దోసకాయ 23, సోరకాయ 15, పొట్లకాయ (1) 18, కందగడ్డ 65, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, మామిడికాయ (1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 40, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు (12) 50 నుంచి 60, మునగకాయ (1) 5 నుంచి 6, పచ్చిబఠానీ 40, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 140, కరివేపాకు 100గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతు బజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

కమిషనర్ చొరవ..నాలుగు రోజుల్లో వేతనాలు

దుండిగల్, మార్చి 26 : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గతేడాది డిసెంబర్ లో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన ఎన్యూమరేటర్లకు మరో మూడు, నాలుగు రోజుల్లోనే వేతనాలు అందనున్నాయి. ఇందుకోసం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ ఆలీ ప్రత్యేక చొరవ చూపడం ఫలించింది. వాస్తవానికి సర్వే పూర్తయిన వారం, పది రోజుల్లోనే సర్వే నిర్వహించిన పొదుపు సంఘాల మహిళలు, సమాచారాన్ని కంప్యూటర్లో అప్‌లోడ్ చేసిన విద్యార్థులకు గౌరవ వేతనాలను చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ అందలేదు. దీంతో సర్వే చేసిన ఎన్యూమరేటర్లతోపాటు, డీటీపీ ఆపరేటర్లకు మొత్తం కార్పొరేషన్ పరిధిలో రూ.65 లక్షలను చెల్లించాల్సి ఉన్నది. ప్రభుత్వం ఈ నిధులను కలెక్టర్ ద్వారా అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది.

గత నెలలో జిల్లా ట్రెజరరీకి ..

గత నెలలో ఎన్యూమరేటర్లకు సంబంధించిన వేతనాలను జిల్లా ట్రెజరరీకి పంపగా అక్కడి నుంచి మున్సిపల్ కార్యాలయానికి అందాల్సి ఉన్నది. ట్రెజరరీ నుంచి నిధులు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఖాతాలో జమ చేయడంలో ఆలస్యం అవుతుండడంతో పాటు సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లు, డీటీపీ ఆపరేటర్లు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి కమిషనర్‌కు వినతి పత్రాలు అందజేస్తుండడంతో పాటు ఇబ్బందులను గమనించిన కమిషనర్ ట్రెజరరీ నుంచి వచ్చే నిధులను మున్సిపల్ ఖాతాల్లోకి బదిలీ చేసుకుంటామని, అప్పటివరకు మున్సిపాలిటీ నుంచి గౌరవ వేతనాలను చెల్లించే విధంగా అవకాశం కల్పించాలని కలెక్టర్‌ను అభ్యర్థిస్తూ లేఖ రాశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి రెండు రోజుల క్రితమే అప్రూవల్ ఇవ్వడంతో వేతనాలు చెల్లింపు లైన్ క్లియర్ అయిందినీ అధికారులు పేర్కొంటున్నారు. నాలుగైదు రోజుల్లో ఎకౌంట్లో గౌరవ వేతనాలను జమ చేస్తామని అధికారులు పేర్కొన్నారు. నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో మొత్తం 55 మంది సూపర్‌వైజర్లు పనిచేయగా 550 మంది మహిళా సంఘాల ప్రతినిధులు కుటుంబ సమగ్ర సర్వే చేపట్టారు.

కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 26 : ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడకుండా పక్కా గా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం యాసంగి 2024–25 కాలానికి సంబంధించి ధాన్యం సేకరణపై పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగు ణ బాయి, వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రకళ, జిల్లా కోపరేటివ్ అధికారి వెంకట్‌రెడ్డి, సొసైటీ చైర్మన్లు, రైస్ మిల్లుల యజమానులు, ధాన్యం సేకరణ కేంద్రాల ఇన్‌చార్జులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వడ్లను తేమ, తాలు, దుమ్ము లేకుండా తూర్పారబట్టి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులను చైతన్యం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇతర రాష్ట్రాలనుంచి ధాన్యం జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లుల యజమానులను సన్నవడ్ల దిగుమతుల సమయంలో జాగ్రతలు పాటించి వాటిని ప్రత్యేక లాట్లు వేసి ప్రత్యేక రిజిస్టర్‌ను ఏర్పాటు చేసుకోవాలని అన్నా రు. రైస్ మిల్లుల వద్ద వడ్లు దింపే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని చెప్పారు.రైతు తమ ధాన్యం అమ్మిన 48 గంటల్లో నేరుగా వారి ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

పోస్టాఫీస్ ప్రారంభం

ఘట్‌కేసర్ : అవుషాపూర్‌లో పోస్టాఫీస్‌ను ప్రారంభించామని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ సుబ్రమణ్యం తెలిపారు. మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగయ్య యాదవ్, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఏఎస్పీ విష్ణుజ్యోతి, అసిస్టెంట్ సూపరింటెం డెంట్ వెంకన్న, పోస్టుమాస్టర్ శ్రీశైలం, సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేశ్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ క్యాంపస్‌లోని దుర్గాబాయ్ దేశముఖ్ మహిళా సభ (డీడీఎంఎస్) లిటరసీ హౌజ్‌లో వివిధ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సర్టిఫికెట్ కోర్సులైన ఎంఎస్ ఆఫీస్ ఇంటర్నెట్, ట్యాలీ ప్రైమ్, బ్యూటీషియన్ కోర్సులతో పాటు స్పోకెన్ ఇంగ్లిష్ అండ్ కెరీర్ గైడెన్స్, పైథాన్, టైలరింగ్, డిజైనర్ బ్లౌజెస్, డ్రెస్ డిజైనింగ్, మగ్గం వర్క్, జూట్ బ్యాగ్ మేకింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ కోర్సుల్లో అన్ని వయసుల వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. వేసవి నేపథ్యంలో ఏడేళ్లు పైబడిన పిల్లలకు పాట్ పెయింటింగ్, గ్లాస్ పెయింటింగ్, డిజైనర్ పేపర్ బ్యాగ్స్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, యోగా, ఫ్లవర్ మేకింగ్, జ్యువెలరీ మేకింగ్, తదితర కోర్సులను అందిస్తున్నట్లు వివరించారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి ఉన్న వారు వచ్చే నెల 6లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కోర్సులు విద్యార్థులు, నిరుద్యోగ యువత, గృహిణిలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. సీట్లు పరిమితమని, ముందుకు వచ్చిన వారికి ప్రథమ ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తామన్నారు. కోర్సుల్లో చేరేందుకు వయోపరిమితి లేదని, కోర్సులను విజయ వంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని చెప్పారు. వివరాలకు 6281139282లో సంప్రదించాలన్నారు.

ఓరియంటల్ లాంగ్వేజెస్ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఓరియంటల్ లాంగ్వేజెస్ కోర్సుల (ఓఎల్సీసీ, పీడీసీ, బీఏ లాంగ్వేజెస్, ఎంఏ లాంగ్వేజెస్) పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల వార్షిక పరీక్షలను వచ్చే నెల 17 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

'ఉగాది ఆనందోత్సవం' బ్రోచర్ ఆవిష్కరణ

రామంతాపూర్ ,మార్చి 26 : ఉగాది పండుగను పురస్కరించుకొని ఉగాది ఆనందోత్సవం పేరిట ఆనంద్ జ్యోతి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి సేవారత్న అవార్డులు ఇవ్వనున్నట్లు స్కూల్ చైర్మన్ కనిగిరి సత్యనారాయణ ప్రసాద్ తెలిపారు. బుధవారం శ్రీనివాసపురంలోనితన కార్యాలయంలో బ్రోచర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఉత్స వం ఈనెల 30న సాయంత్రం 4 గంటలకు శ్రీనివాసపురం కమిటీ హాల్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామంతపూర్, హబ్సిగూడ కార్పొరేటర్లు బండారి వెంకట శ్రీ వాణి, చేతన హరీశ్ హాజరవుతారన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

శామీర్‌పేట: యువత చెడు అలవాట్లకు దూ రంగా ఉండాలని జినోమ్ వ్యాలీ ఎస్ఐ ప్రత్యూష రెడ్డి అన్నారు.లాల్‌గడి మలక్‌పేట్ పంచాయతీ వద్ద బుధవారం ప్రగతి మహావిద్యాలయ పాఠశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మద్యపానం అనర్థాలపై నాటకరూపంలో అవగాహనకల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి.శోభారాణి, కానిస్టేబుల్ లక్ష్మణ్, శ్రీశైలం, నిఖిత, నాయకులు పాండు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that Mrs. Batthula Aparna, W/o. Mr. Raghuram is proposing to mortgage the below mentioned property on behalf of M/s. Nexwave Talent Management Solutions Pvt. Ltd., in favor of my client Axis Bank Ltd., having one of its Office at Ranigunj, Secunderabad, in order to avail a loan facility. That the said mortgager represented that Late Santhosh Kumar, S/o. K.Sadasiva Rao was the absolute owner of the property by virtue of Regd. Sale Certificate No. 3237/2010, Dated 14-10-2010. On his demise, she has purchased the said property from his legal heirs/successors viz., (1) Mrs. Usha Kumar Kogilwaimath, (2) Mr. Sandeep Kogilwaimath and (3) Ms. Shreya Kogilwaimath under Regd. Sale Deed No. 9256/2024, Dated 29-08-2024. She also further represented that she has lost the original link documents pertaining to the said property bearing document Nos. (1) 719/2005, Dated 20-01-2005, (2) Regd. MoDT No. 455/2008, Dated 30-01-2008 and (3) Regd. Sale Deed No. 4402/2005, Dated 31-03-2005 and the whereabouts of the same are not yet traced and thus she is not in a position to give the custody in favour of my client. If anybody has any claim, right, title, interest or objections whatsoever in respect of the said property may contact the undersigned in the below mentioned address with all relevant documents within 7 days from the date of publication of this notice. In case, no objections are received my client will proceed further and accept the mortgage. The claims thereafter if any shall not be entertained.

SCHEDULE OF PROPERTY

All that the Plot No. 416 in Sy.No. 74, admeasuring 270.39 Sq.yds. or 226.05 Sq.mtrs. of Hyderabad Urban Development Authority approved layout of the Journalists Co-operative Housing Society Ltd., Phase-III, situated at Gopanapally Village, Serilingampally Mandal, Ranga Reddy District and bounded by: North: 9.00 Mtrs. wide Road, South: Plot No. 421, East: Plot No. 417, West: Plot No. 415.

Sd/- RAJA GOPAL REDDY & Associate Advocates
Flat No. 105, Sai Swaroop Apartments,
Lane beside to Hotel Central Park, Hyderaguda,
Hyderabad-29, **040-23210728, 9866313940.**